

# పరోక్ష మార్గం

సుస్మితా రమణమూర్తి

అవకాశాలున్నాయట!?... కారణం మా సుబ్బారావు మాజీ యంపీ దగ్గర్నుంచి ఏదో ఉత్తరం తీసుకొచ్చాడట! సుబ్బారావింకా తన కొడుకుని స్కూలుకి తీసుకు రాలేదట! లేకుంటే ఈపాటికే ఆ సీటుకూడా ఐపోయుండేదట! ఆరోక్లాసు సీటుకి 'ఎంపి'గారి రికమండేషన్ !!!

మొదట నమ్మలేక పోయాను. చలపతిరావులాంటి హెడ్మాస్టర్‌గారు చెప్పబట్టి నమ్మాల్సొచ్చింది.

ఆ స్కూల్లో మావాడు చేరాలంటే తనా సీటు ఎలాగోలా సంపాదించే మార్గం చూడాలి. ఆ సీటొస్తే వాడి చదువు ఓ గాడిలో పడుతుంది. పబ్లిక్ పరీక్షలు కూడా ఇట్టే పాసయిపోతాడు. అన్నీ బాగానే ఉన్నయ్! ఐతే సీటు సంపాదించేదెలా?...

చేర్చుకునే పద్ధతిలో మాత్రం క్రమశిక్షణ లేకపోవడం తనలాంటి వాళ్ళకి ఇబ్బందిగా వున్నప్పటికీ- ఈ విషయాన్ని పట్టించుకునే నాథుడెవడూ లేకపోవడం నిజంగా శోచనీయం.

ఆ స్కూలు అభివృద్ధికి ఎప్పుడో నల్లధనాన్ని విరాళాలిచ్చిన దాతలే చాలాకాలం నుంచి తెరవెనుగ్గా పిల్లల సీట్ల వ్యవహారంలో అక్రమంగా అవినీతిగా ఆర్జిస్తున్నారని తనలాంటివాడికి తెల్సినా— ఆ పద్ధతిలో తనెలాను సీటు సంపాదించలేడు. వారి పద్ధతి ప్రకారం పరీక్షలో బాగా మార్కులు రాకపోయినా — ఓ అయిదొందలు మనవి కాకుంటే సీటు మనల్నే వెదుక్కుంటూ వస్తుంది. అయినా తన కంతటి ఆర్థిక స్తోమ తెక్కడిది ? చలపతిరావుగారు ఆ స్కూలుకి హెడ్మాస్టరే అయినా- వ్యవహారం అంతా ఆ పెద్దవాళ్ళ అజ్ఞాత హస్తాలే చూసుకుంటున్నాయ్.

ఈ పద్ధతి చలపతిరావుగారికి ఇష్టంలేకున్నా— తను మాత్రం ఆ పెద్ద తలకాయల్ని ఎదిరించలేక— ఎదిరిస్తే తనను ఏ మూలకో బదిలీ చేయించేస్తారేమోనన్న భయం, దిగులుతో తనకేమీ తెలియనట్టు వుంటున్నారు.

ఆ స్కూల్లో ఆరో తరగతి క్లాసులు రెండే వుండటం చాలా ఇబ్బందిగా వున్న మాట నిజమే అయినా— క్రిందటేడుకంటే ఈయేడు కాస్త నయం. గత సంవత్సరం మరీ ఒక్కటే తరగతి వుండేది. పెద్దవాళ్ళ ప్రయత్నంవల్ల ఈ ఏడాది ఆరో తరగతికి రెండు గదులు కేటాయించేరు. అయినప్పటికీ అన్నిసీట్లూ అనఫిషియల్‌గా పెద్దవాళ్ల పలుకుబడికి ఐపోయాయని- ఆస్కూల్లోని ఓ పంతులిద్వారా తెల్సి- ఆ చలపతిరావుగార్ని స్వయంగా వారింటిదగ్గర కల్సినా ప్రయోజనం లేకపోయింది. మీరు పెట్టిన పరీక్షలో మావాడు పాసయాడు. ఎలాగోలా సీటిచ్చి పుణ్యం కట్టుకోమని- అర్థించినప్పటికీ లాభంలేక పోయింది. ఉన్న అరవై సీట్లకి- మెరిట్ కుర్రాళ్ళకి, పలుకుబడి బాబుల పిల్లలకి అప్పుడే యాభై తొమ్మిది సీట్లు కేటాయించేశారట! ఇక మిగిలిన ఒక్క సీటుకి మా ఆఫీసులో పనిచేస్తున్న సుబ్బారావు కొడుక్కి రావడానికి చాలా వరకు సుబ్బారావు 'ఎంపి' రికమండేషన్ సంపాదించాడు.

తనుగనక్క మరేద్వారా మంచి 'రికమండేషన్' కొట్టిస్తే?... ...

హూఁ! తనముఖం అంత పెద్దోళ్ళ రికమండేషన్ సంపాదించేదే అయితే తనిలా గుమస్తాగిరీతో గింజుకోడం దేనికి ? కనీసం హెడ్మాస్టర్‌గారి మాట సాయం కూడా తను సంపాదించలేడు.

ఐతే వాడి సీటుకి... ...

"ఏమిటా రంగనాథం! ఏమిటి నీలో నీవే గొణుక్కుంటున్నావ్ ?" అన్న నా ఆఫీసు మిత్రుడు అప్పలరాజు మాటలకి నా ఆలోచనలు కాస్త పల్చబడ్డాయ్.

మళ్ళీ వాడే అడిగేడు! "ఇంతకీ మీవాడి సీటు సంగతేమైంది ?"

మావాడి సీటు సంగతి అప్పలరాజు నోటిద్వారా విన్న నాకు—వాడి కొడుకు సంగతి గుర్తొచ్చి, "ఇంతకి మీవాడి సంగతేమైంది ?" అడిగాను.

"ఇంకా ఏమీ తేల్లేదురా! ఆ చలపతి

# గుమ్మడిపూవు బజ్జీలు

చిటపట చినుకులు పడుతూ ఉంటే వేడి వేడిగా ఏదైనా తినాలనిపిస్తుంది. పెరట్లో గుమ్మడి తీగె వుంటే వర్షాకాలం పువ్వుల పూస్తూ అందంగా కనిపిస్తుంటుంది. రెండు పువ్వులు కోసుకుంటే మనకి వేడి వేడి టిఫిన్ తయారవుతుంది.

ముందుగా గుమ్మడి పువ్వుల పురుగు పుట్టా లేకుండా శుభ్రం చేసుకొని రేకులుగా విడదియ్యాలి. అలాగే శనగపిండి జల్లించి కొద్దిగా ఉప్పు, చిటికెడు సోడా, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కలిపి బజ్జీల పిండి మాదిరి కలుపుకోవాలి. బాణలిలో నూనె కాగాక గుమ్మడి పూవు రేకులను ఒక్కొక్కటి శనగపిండిలో ముంచి నూనెలో వదలాలి. ఎర్రగా వేగాక తీసి పళ్ళెంలో పెట్టాలి. ఈ గుమ్మడి పూవు బజ్జీలు వేడిగా తింటే భలే రుచిగా వుంటాయి.

— ముద్దా సరస్వతి



# వంటలు

# చిట్టి మిరియాలు

కావలసిన పదార్థాలు: 1 కప్పు గోధుమరవ్వ (సుజీ), 1½ కప్పులు మైదా, నిమ్మకాయంత వెన్న, 10 గ్రాములు మిరియాలు, 10 గ్రాములు వాము, ¼ కిలో డాల్డా కాని, నూనెగాని, తగినంత ఉప్పు.

పులుసు గిన్నెలో రవ్వ, మైదా, సుజీ జల్లించి, వాము ఉప్పు వెన్న వేసి బాగా కలిపి తర్వాత నీళ్ళు తగినన్ని పోస్తూ పూరీ పిండికన్నా గట్టిగా కలుపుకోవాలి. గోళీకాయంత సైజులో ఈ పిండిని చిన్న చిన్న ఉండలు చేసి పెట్టుకోవాలి. రొట్టెల పీటమీద కాస్త మందంగా వత్తి ఒక మిరియం గింజ మధ్యన నొక్కాలి. అట్లకాడ మొనతో (పెనకవేస్తే మొన) ఈ బిస్కట్ల పై పొడవాటి గ్యాస్ మీద సన్నసెగ పైన మూకుడు పెట్టి నూనె కాగనిచ్చి 7, 8 చొప్పున వేసి దోరగా వేయించి తియ్యాలి. చల్లారాక డబ్బాలో పోసుకోవచ్చు. ఇవి ఎన్ని రోజులైనా పాడయిపోవు.

- ఎన్. లక్ష్మి.

# అరటిపండు హల్వా

కావలసిన వస్తువులు: పెద్ద అరటి పండ్లు ఆరు, పంచదార రెండున్నర కప్పులు, నెయ్యి ఒకటింబావు కప్పులు, జీడిపప్పు 50 గ్రాములు, మైదాపిండి ఒకటింబావు కప్పు, వెనిల్లా ఎసెన్సు ఒక టీ స్పూను.

తయారుచేయు విధానము: అరటి పళ్ళకు తొక్కు తీసి, చాకుతో సన్నని బిళ్ళలుగా ముక్కలు కోయాలి. బాణలిలో సగం నెయ్యిపోసి పళ్ళముక్కలు వేసి వేయించాలి. ఐదు నిమిషాలు వేగాక దించి చల్లార నిచ్చి, ఒక గరిటతో అంతా బాగా నలిపి, మైదాపిండి వేసి కాడతో బాగా కలిపి మళ్ళీ పొయ్యిపై పెట్టాలి. కాస్సేపు కాడతో కలిపి తర్వాత మిగిలిన నెయ్యి, పంచదారపోసి అడుగంటకుండా కలియ పెడుతూ వుండాలి. క్రమంగా పాకం కాస్త గట్టి పడే వరకూ కలియపెట్టాలి. ఇక నేతిలో వేయించిన జీడిపప్పు, వెనిలా ఎసెన్సు వేసి మరో మారు బాగా కలిపి హల్వాపలె చిక్కనయ్యాక దించేసుకోవాలి.

—శ్రీమతి గార్ల సరస్వతి.

---

రాసగార్ని ఎంత బ్రతిమిలాడినా లాభం లేకపోయింది. సీట్లన్నీ అయిపోయాయట! మరో స్కూల్లో ప్రయత్నిస్తాను" అన్నాడు అప్పలాజు.

"ఒక్కసీటు తప్ప మిగతావన్నీ పెద్ద వాళ్ళందరూ తన్నుకుపోయార్రా! ఇక మిగిలిన ఆ ఒక్క సీటుకి మన సుబ్బారావు 'ఎంపీ'గారి దగ్గర్నుంచి పుత్తరం తీసుకొచ్చాడట! ఇంకా వాడి కొడుకు జాయిన్ అవలేదు. వెధవది ఆలోకాన్సు సీటు గురించి ఎన్ని పాట్లురా? నిజంగా రోజులు మారిపోయాయి." వాకు చెప్పిన విషయం వాడి చెవినేశాను.

"మన సుబ్బారావు కొడుక్కి వంట్లో బాగాలేదురా అందుకే ఇంకా చేర్పించలేదు గురుడు పెద్ద పట్టే పట్టాడన్నమాట! ప్రక్కసీటు గాణ్ని నాకే తెలీదు. వాడి రికమండేషన్ వ్యవహారం!? అంటే మంది రికమండేషన్ గనక్క మనం సంపాదిస్తే ఆ సీటు మనకు రావొచ్చన్నమాట?"

"మహారాజులా వస్తుంది అయినా

# పరోక్ష మార్గం

అంత పెద్ద 'రికమండేషన్' మనం సంపాదించొద్దా?"

"మళ్ళీ కలుద్దాంరా!" అంటూ వాడెళ్ళి పోయాడు ఉత్సాహంగా.

* * *

వారం రోజుల్తర్వాత అనుకోకుండా బజార్లో చలపతిరావు గారు కన్పించి మావాణ్ణి స్కూలుకి తీసుకురమ్మనిచెప్పారు. ఎందుకని అడిగితే మా వాడికి సీటిస్తున్నా రని చెప్పారు. ఆ మాట విని మొదట ఆశ్చర్యంతో నోరు తెరిచాను.

'ఎంపి' రికమండేషన్ సంపాదించిన సుబ్బారావు కొడుక్కి రాకుండా ఏ రికమండేషనూ లేని మావాడికి సీటెలా వచ్చిందని వారిని అడక్కుండా వుండలేక పోయాను. దానికి వారు చిన్నగా మందహాసం చేస్తూ ఇలా అన్నారు:

"మొదట మీవాడికి సీటొస్తుందని నేను కూడా అనుకోలేదండీ! మీ ఆఫీసులో పనిచేస్తున్న సుబ్బారావు - అప్పలాజు తమ స్వార్థం కోసం తమ పిల్లలకు తెచ్చుకున్న రికమండేషన్లే పరోక్షంగా మీవాడికి సీటొచ్చే లాగా చేశాయ్!"

వారు చెప్పింది అప్పటికి అర్థంగాక అయోమయంగా వారి ముఖంలోకి చూడ్డంతో మళ్ళీ వారే విషయాన్ని వివరించి చెప్పారు. అప్పలాజు కూడా ఓ మాజీ 'ఎమ్. ఎల్. ఏ.' గారి రికమండేషన్ తీసుకొచ్చాడట!!

ఒక్క సీటు! ఆ ఒక్క సీటుకి-

సుబ్బారావుది-'ఎంపీ' గారి రికమండేషన్!

అప్పలాజుది-'ఎమ్ ఎల్ ఏ.' గారి రికమండేషన్!!

ఆ ఒక్క సీటు ఎవర్ని కాదని ఎవరి కిచ్చినా బాగుండదని-

చివరికి ఇద్దర్నీ కాదని మావాడికి ఆ సీటివ్వడం జరిగిందట!!

విషయం అర్థమైన నేను ఆశ్చర్యంతో మరోసారి నోరు తెరచి ముక్కుమీద వేసుకున్న వేలు తీయడమే మరిచాను.